# ఆక్రమిత పంట కాలువ పరిశీలన



**ఆత్మకూరు నవభూమి మే 8 :**జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఆత్మకూరు పట్టణంలోని ఓబుల్ రెడ్డి నగర్ లో ఆక్రమిత పంట కాలవలను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని స్పార్క్ సిటీ వెనుకవైపున ఉన్న ఓబుల్ రెడ్డి నగర్ కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా మొత్తం ఎనిమిది సర్వే నెంబర్లలో 20 ఎకరాలలో 4 లేఔట్లను ఏర్పాటు చేశారు.. ఈ అనుమతి లేని అక్రమ లేఅవుట్లలో మున్సిపాలిటీ, హూడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలలో ఏ ఒక్కటి నుండి కూడా అనుమతులు లేకుండా ఈ లేఅవుట్లు వేసి ఉన్నారు.. వ్యవసాయ భూములలో లేఔట్లు వేయడం వల్ల పంట కాలువలు కూడా ఈ లేఅవుట్ల లలో కలుపుకొని పూడ్చి వేయడంతో ఆత్మకూరు తో పాటు వెంకట్రావుపల్లి, నర్సాపురం తదితర గ్రామాలలో పంటల సాగుకు నీటి ప్రవాహానికి ఇబ్బంది ఏర్పడి రైతులకు ఇబ్బందికర పరిస్థితి నెలకొంది.. తమ పంట కాలువను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్నారని ఈ ప్రాంత రైతులు పలుమార్లు అధికారులకు విన్నవించుకుని ఉన్నారు.. దీనిపై వీరికి మద్దతుగా సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేత పందిరి సుబ్బయ్య, ఆత్మకూరు ప్రాంత నేత దీపోగు బాబు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో నేడు రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు కాలవల హద్దులు నిర్ణయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంట కాలువలు ఎంతవరకు ఉన్నాయో అంతవరకు హద్దులు నిర్ణయిస్తూ కర్రలను నాటారు..మరో రెండు రోజులపాటు పూర్తి సర్వే జరిపి నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తామని ఇరిగేషన్ ఏఈ రవికుమార్ రెడ్డి తెలిపారు..రైతాంగ సమస్య కావడంతో వారికి మద్దతుగా జిల్లా రైతు సంఘం నేత లక్కు ప్రసాద్ కూడా ఈ సర్వే లో పాల్గొన్నారు. పంట కాలవలు ఆక్రమణ పై ఫిర్యాదు ఇచ్చిన దీపోగు బాబు తో పాటు ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వేయర్, ఆర్ఐ, వీఆర్వో ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఘనంగా తెలుగుదేశం పార్టీ యువ నేత పల్లి శ్రీను జన్మదిన వేడుకలు



**దెందులూరు మే 8 నవభూమి :**చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతర కృషి చేసిన లింగపాలెం మండలానికి చెందిన యువనేత పల్లి శ్రీను జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.తెలుగుదేశం పార్టీలో పల్లి శ్రీను తెలుగుదేశం పార్టీ లో చేయని పోరాటం లేదు.. తిరగని జిల్లా లేదు, చేయని కార్యక్రమం లేదు.తను అటెండ్ అవ్వని ధర్నా అంటూ లేదు..తను పాల్గొనని బహిరంగ మీటింగ్ లేదు... తెలియని నాయకుడు లేదు....అన్న అని పిలవని కార్యకర్తలేదు...ఆ చిరునవ్వు ఒక కళ.. ఆ చూపు ఒక మాధుర్యం ఆ మనసు మానవతానికి స్థిరతత్వం.... అందరూ పెద్ద నాయకులతో సెల్ఫీలు దిగుతున్న.అదే నాయకుడు ఓయ్ శీను ఎలా ఉన్నావ్....? అని పిలిపించుకునే ఏకైక యువ నాయకుడైన అనుకోండి విధేయుడు అయినా అనుకోండి.అధినాయకుడు భార్య కోసం అద్దంత్ర దెబ్బలు తిన్న యువకుడు.కోపం తెలియదు.. జాలే తెలుసు... ఆ జాలితోనే...సుమారు 200 కు పైగానే ఒక సంస్థతో భాగస్వామి అయి వీలు చైర్లు అందించిన గొప్ప మృది స్వభావి,తాను సాలువ కప్పని నాయకుడు లేడు, మొక్క తీసుకొని నాయకురాలు లేదు అని పల్లి శ్రీను అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పల్లి శ్రీను జరగాలి వేడుకలు నిర్వహించారు.

# వర్షాకాలం రావడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే అవకాశం లేదు

## డ్రైనేజీల ఆక్రమణలపై పంచాయతి అధికారులు చర్యలు

## గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు





**దెందులూరు మే 8 నవభూమి :**వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.భీమడోలు పంచాయతీ పరిధిలో కొంతమంది పంచాయతీకి సంబంధించిన డ్రైనేజీని ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మించుకున్న నేపథ్యంలో పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. వర్షాలు ప్రారంభమయ్యాయని వర్షపు నీరు ఇళ్లలో వాడకం నీరు రోడ్లపై వస్తున్నాయని డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆక్రముల తొలగించాలని పదేపదే ఆక్రమణదారులకు తెలిపినప్పటికీ వారు ఆక్రములు తొలగించలేదని దీంతో పంచాయతీ అధికారిలే ఆక్రమణ సాధించే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఇప్పటికే భీమడోలు పంచాయతీ గ్రామం అంతా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులందరూ డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా మాట్లాడుతూ భీమ డోలు పంచాయతీ పరిధిలో ప్రజలందరూ తమ ఇళ్లలో నీరు రోడ్లపైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఆస్తులను అందరం కలిసి కాపాడాలని ప్రజలందరికీ ఉపయోగపడే డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్య పరిరక్షణకు అందరూ సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులును పంచాయతీ కార్యదర్శి తనుజా కోరారు.

# ఘనంగా భాజపా జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ కిషోర్ జన్మదిన వేడుకలు



**దెందులూరు మే 8 నవభూమి :**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మందూరి బుజ్జి గోపాల్, మండల బిజెపి అధ్యక్షులు చీకటి లక్ష్మీప్రసన్న, తోపాటు పలువురు బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి విక్రమ్ కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మా మార్గదర్శకులు శ్రీ చౌటపల్లి విక్రమ్ కిషోర్ కు కందుల రమేష్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏలూరు జిల్లా శాఖ ఎంఎస్సీ అధ్యక్షులు ఆధ్వర్యంలోను పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.



## 11నెలల్లో 250 కోట్ల రూపాయల

# సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు

◆ అది ముఖ్యమంత్రి చంద్రబాబుకి పేదల ఆరోగ్యం పట్ల స్పందన ◆ అనంతకు 100టీఎంసీల నీరు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ◆ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటిలి%ఎ ◆ 1మందికి 13.34లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ◆ గత ప్రభుత్వంలో హంద్రీనీవా ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి తీసింది లేదు



**అనంత పురం బ్యూరో మే 08 నవభూమి** కేవలం 11నెలల్లో 250రూపాయలు పేదల ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన సాయమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఇవాళ ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 11మందికి 13.34కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 11నెలల కాలంలోనే కోటిన్నర లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో చాలా ఉదారంగా స్పందిస్తున్నారని.. అందుకే ఇప్పటికే 250కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించారన్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ వారికే సీఎంఆర్ఎఫ్ సాయం అరకొరగా ఉండేదన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పుడు ఆ బిల్లులన్నీ ముఖ్యమంత్రి చెల్లించి పేదలకు వైద్యం అందేలా చూస్తున్నారన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో ఎల్ఓసీ ద్వారా కూడా సాయం చేస్తున్నారన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా అంటే ప్రత్యేక అభిమానం అని అందుకే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. శుక్రవారం రోజు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. గతంలో శ్రీశైలం నుంచి 50టీఎంసీలు నీరు వచ్చేదని ఇప్పుడు వంద టీఎంసీలు తీసుకురావాలని కాలువను డబుల్ చేస్తున్నారన్నారు. అలాగే జీడిపల్లి నుంచి లైనింగ్ చేస్తూ అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చూస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని దగ్గుపాటి విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటివి చేశారన్నారు. గాంధీ జయంతి లోపు అనంతపురంలోని డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని.. అలాగే డంపింగ్ యార్డుకు స్థల సేకరణ కూడా పూర్తైందన్నారు. దాదాపు 3లక్షల టన్నుల చెత్త క్లియర్ చేయాల్సి ఉందన్నారు. మరువ వంక, నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. అమృత్ స్కీం కింద 85కోట్ల పీఏబీఆర్ నుంచి తాగునీరు అందించే పనులు వేకంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, మాజీ కార్పొరేటర్ వడ్డే సరళ, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, దత్తాత్రేయాల కమిటీ చైర్మన్ రాయల్ మధు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేయం బాషా,బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నారాయణస్వామి యాదవ్, ఈడిగ నాగభూషణం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 1.పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారు..మారుతి ప్రకాష్, అనంతపురం రేపు ఆరోగ్యం బాగాలేక ఆపరేషన్ చేశారు. రూ. 2.82 లక్షల వరకు ఖర్చు వచ్చింది. ఇందు కోసం అప్పు చేశాను. గతంలో వైసిపి పార్టీ నగర అనంతపురం నగర యువజన అధ్యక్షుడిగా పనిచేశాను. ఇలాంటి సమయంలో నాకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందుతుందని ఊహించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎంతో గొప్ప హృదయంతో స్పందించి... నాకు రూ. 1.02 లక్షల రూపాయల సాయం సాయం చేశారు. అలాంటి పేదల విషయంలో పార్టీలు కూడా చూడకుండా సాయం చేస్తున్న దేవుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం....2.ముఖ్యమంత్రి సాయాన్ని జీవితంలో మరువలేం..రజియా, 5వ రోడ్డులి%ఎ%నా కుమారుడికి బోన్ ఇన్ఫెక్షన్ తో ఎంతో ఇబ్బందులు పడ్డాం. ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు తీసుకున్నాం. ఇందుకు రూ.1.30లక్షలు ఖర్చైంది. అప్పులు చేశాం. ఇలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మాకు సాయం అందించారు. కష్టకాలంలో 55వేలు సాయం అందింది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అందించిన ఈ సాయాన్ని ఎప్పటికీ మరువలేం. ఎమ్మెల్యే దగ్గుపాటికి కూడా మా కృతజ్ఞతలు.3.మనసున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు.. భాగ్యలక్ష్మి నా భర్త సూర్యప్రకాష్ కి హార్ట్ స్ట్రోక్ వచ్చింది. సమస్య చాలా కష్టంగా ఉందని చెప్పారు. బెంగళూరుకి తీసుకెళ్లాం. అక్కడ ఆపరేషన్ చేశారు. అయినా ఆయన చనిపోయారు. కానీ మాకు 4లక్షల రూపాయల వరకు ఖర్చు వచ్చింది. మా పిల్లలు ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎంతో మంచి మనసుతో స్పందించి.. రూ.1.41లక్షలు అందించారు. ఈ సాయాన్ని ఎప్పటికీ మరువలేం. ముఖ్యమంత్రి గారికి జీవితాంతం రుణపడి ఉంటాం.4.సీఎం గారు మిమ్మల్ని ఎప్పటికీ మరువలేం.. నదీమ్, మున్నానగర్ మా నాన్న షేక్ రహీం గారికి బ్రెయిన్ ట్యూమర్ వచ్చింది. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో సర్జరీ చేశారు. అయినా మా నన్నని బ్రతికించుకోలేకపోయాం. ఇందుకోసం రూ.4.50లక్షలు ఖర్చైంది. చాలా అప్పులు చేశాం. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రూ.1.58లక్షలు అందించారు. ఆయన ఎంతో గొప్ప హృదయమున్న వ్యక్తి. పేదల ఆరోగ్యం విషయంలో ఆయన స్పందిస్తున్న తీరు చాలా బాగుంది. సీఎం గారిని ఎప్పటికీ మరువలేం.5.ముఖ్యమంత్రి చంద్రబాబు చేయకుంటే అప్పుల్లో మునిగిపోయేవాడిని.. చీమల నగేష్ నా కుమారుడు చీమల రాఘవకు రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేర్చాం. దాదాపు రూ.9.50లక్షలు ఖర్చైంది. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వద్దకు వెళ్లాం. వెంటనే ఆయన స్పందించి.. సీఎంఆర్ఎఫ్ కోసం పంపించారు. చంద్రబాబు గారు మా బాధల్ని అర్థం చేసుకుని.. రూ.3.17లక్షలు సాయం అందించారు. ఇంత సాయం చేస్తారని నేను ఊహించలేదు. ముఖ్యమంత్రి గారు సాయం చేయకపోయి ఉంటే.. అప్పుల్లో ఉండేవాడిని. ఎప్పటికీ ఆయన రుణం తీర్చుకోలేను.

# హంద్రీ నీవా అనంత ఉమ్మడిజిల్లాకు వరం

◆ హంద్రీ నీవా కాలువ వెడల్పు పూర్తి అయితే పుట్టపర్తి నియోజవర్గంలో అన్ని చెరువులకు నీళ్లు ◆ చంద్రబాబు రుణం తీర్చుకోలేనిది ◆ ఈ ప్రాంతం మరో కోస్తా ఆంధ్రగా మారుతుంది ◆ ఉమ్మడి జిల్లా నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుదాం

**అనంతపురం మే08 నవభూమి :**హంద్రీనీవా ప్రాజెక్టు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఒక వరం లాంటిదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు పూర్తిగా వస్తే సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జలాలు అందిస్తే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎంతో ఆలోచించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలువ వెడల్పు నిర్మాణం పూర్తి అవుతే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. మరో కోస్తా ఆంధ్రగా ఈ ప్రాంతం మారుతుందని తెలిపారు. జీవితాంతం ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారన్నారు.హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘనంగా స్వాగతం పలకాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద గురువారం హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమం తో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించడానికి సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు ఉదయం 10.50 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానంలో రానున్నట్లు తెలిపారు. ఇక్కడి నుంచి



అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి 11.30 గంటలకు హాజరవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సత్యసాయి పుట్టపర్తి జిల్లా తో పాటు అనంతపురం జిల్లా ప్రజానీకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిలిచి ఘనంగా స్వాగతం పలకాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు సత్యసాయి ఎయిర్ పోర్టు వద్ద స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికేందుకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తి ఎయిర్పోర్ట్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఘనస్వాగతం పలికేందుకు ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు హాజరవుతారని తెలిపారు.

## సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత

# వదంతులను వ్యాపింపజేస్తే కఠిన చర్యలు










**బాపట్ల – నవభూమి :** సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత రెచ్చగొట్టే వదంతులను వ్యాపింప చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్న సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను, డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను పరిశీలించారు. రెచ్చగొట్టే విధంగా వార్తలను సోషల్ మీడియా వేదికగా వ్యాపింప చేసే వారిని వేగవంతంగా గుర్తించాలని సోషల్ మీడియా సెల్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సామాజిక మాధ్యమాన్ని/ గ్రూపులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేసే వారిని గుర్తించి వారి పూర్తి స్థాయి వివరాలను సేకరించి సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. డీపీఓలో పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది యొక్క జీతభత్యాలు, టిఏలు, ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్లు మొదలైన ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వీస్ బుక్కులు ఇతర అన్ని రకాల రిజిస్టర్స్ ని అప్ టు డేట్ గా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన రిప్లైలను త్వరితగతిన పంపించాలన్నారు. పోలీస్ సిబ్బందికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా మాధ్యమాలపై సైబర్ సెల్, సోషల్ మీడియా పోలీసులతో నిరంతర నిఘా ఉంచామన్నారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాపింప చేసినా, ఆడియో, వీడియోల రూపంలో సందేశాలను పోస్ట్ చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పోస్ట్ చేయాలని సూచించారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్, నిర్వాహకులు వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనియెడల గ్రూప్ అడ్మిన్లు, నిర్వాహకులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయ కుమార్, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాజాత ద్వారా ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలి

## జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్



**అనంతపురం మే 8 నవ భూమి :** కళా జాత ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన కల్పించాలని జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించేందుకు కళాజాత కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 20 రోజులు పాటు కళాబృందాలు రోజుకొక చోట వీధి నాటక కళారూపం ద్వారా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవి ప్రభావం ఉన్న 20 మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జివి రమణ, పి ఎం ఓ నాగన్న, మురళి, నారాయణ స్వామి, చైల్డ్ ఫండ్ ఇండియా రమేష్ యాదవ్ మరియు వారి సిబ్బంది, రిడ్స్ నరేష్, వారి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో కల్వర్ట్ల నిర్మాణం

**అనంతపురం మే 08 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ 4 విధానం ఆదర్శంతో, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో 42వ డివిజన్ టిడిపి నాయకుడు ఓంకా రెడ్డి తన సొంత నిధులతో 42వ డివిజన్ టి వి ఎస్ షోరూమ్ వెనుక భాగం) నందు రెండు కల్వర్టులను నిర్మించడం జరిగింది. గత కొంతకాలంగా ఈ కల్వర్టులు శిథిలావస్థకు చేరుకోవడంతో డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, వయోవృద్ధులు రోడ్డు దాటడానికి కూడా అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయం గమనించిన టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి తన సొంత నిధులు 60 వేల రూపాయలతో పాత కల్వర్టుల స్థానంలో నూతనంగా రెండు కల్వర్టులను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పీ 4 విధానం ఆదర్శంతో, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి స్ఫూర్తితో తాను కల్వర్టుల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ బోయ రాము, భూత్ ఇన్చార్జులు రామాంజనేయులు, బోయ శ్రీనివాసులు, మెడికల్ బాబా, డిఎం భాష, చంద్రమౌళి నాయుడు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వ్యవసాయ కళాశాల 80వ వార్షికోత్సవ వేడుకలు




**బాపట్ల - నవభూమి :** బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్యాలను ఎంపిక చేసుకుని కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని ఆకాక్షించారు. ఎంతోమందికి ఉజ్వల భవిష్యత్తు ఇచ్చి సాంకేతిక వ్యవసాయంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగా కళాశాలకు ఉందన్నారు. గొప్ప వ్యవసాయ నిపుణులను మన రాష్ట్రానికి కళాశాల అందించిందన్నారు. హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తార సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను పెంపొందించాలని పేర్కొన్నారు. కళాశాల డీన్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, వ్యవసాయ విద్యారంగంలో నూతన అవకాశాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసూన రాణి బోధన, పరిశోధన విస్తరణలో గత సంవత్సరం కళాశాల సాధించిన పురోగతి వార్షిక నివేదికను అందజేశారు. గత నెలలో జరిగిన సాహిత్య, క్రీడా సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పీ.జీ. స్టడీస్ డీన్ డాక్టర్ ఏ.వి.రమణ, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతిచెందిన టీడీపీ కార్యకర్త వేణు గోపాల్ ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి



**అనంతపురం మే 08 నవభూమి :** నలమాడ మండలం యర్రవంక పల్లి లో వేణు కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ కుటుంబాన్ని బుధవారం యర్ర వంకపల్లిలోని వారి నివాసానికి వెళ్లి మృతుడు వేణుగోపాల్ తల్లిదండ్రులు నరసప్ప వేణు గోపాల్ భార్య లక్ష్మి ,కుమారుడు నందకుమార్ ను పరామర్శించి వారిని ఓజార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి పార్టీ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ మంత్రితోపాటు స్థానిక టిడిపి నాయకులు ప్రసాద్ రెడ్డి అన్నం లక్ష్మీనారాయణ రామాంజనేయులు మధు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

### వాల్మీకి నాయకులు



**ఎమ్మిగనూరు, మే 08 (నవభూమి):** వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన వాల్మీకి నాయకులు.నందవరం గ్రామం నందు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డిని వాల్మీకి నాయకులు కోరారు.వారు ఎమ్మెల్యే బీవీ వినతి పత్రాన్ని అందించారు.వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద రాముడు,చిన్న రాముడు,లింగమూర్తి, తిమ్మరాజు,మోహన్,భీమన్న,గజేంద్ర నాయుడు.. పాల్గొన్నారు.

## టిడిపి నాయకుని పరామర్శించిన టిడిపి నాయకులు



**పుల్లల చెరువు నవభూమి మే 10 :**పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కర్ల బసవయ్యను పరామర్శించిన పుల్లలచెరువు మండల యం. పి. పి.కందుల వెంకటయ్య . పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ , రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య , మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి , పుల్లలచెరువు టౌన్ పార్టీ అధ్యక్షులు మేడికొండ అనిల్ కుమార్ , కొలుకులూరి కుమార్ . నాగేశ్వరావు.

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రారంభోత్సవం

### శ్రీ సీత రామలక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట

### అంబేద్కర్ కాలనీ రామాలయంలో

### వార్షిక ఉత్సవాలు ప్రారంభం





**ఆత్మకూరు నవభూమి మే 8** :ఏఎస్పేట మండలం ఆనుమసముద్రం పంచాయతీ మజర అంబేద్కర్ కాలనీ లో ఉన్న శ్రీ రామాలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయ దాతలు పాణ్యం వెంకటరమణయ్య ధర్మపత్ని అరుణ, పాణం వెంకటరావు మీరాబాయి, కరేటి రమణయ్య పూర్ణిమ ,కరేటి రమణయ్య నరసమ్మ ,కరేటి చంద్రశేఖర్ విజయమ్మ ,కరేటి రవి బిందు దంపతుల ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ఆలయం ముందు భాగంలో రాతి ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ప్రత్యేక భారీ క్రేన్ల సహాయంతో ఈ ధ్వజస్తంభం నిలిపారు. వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు ప్రాణం పెంచలయ్య, పాణ్యం ధర్మమూర్తి పైడి రామనారాయణ పాణ్యం మోహన్ రావు, ప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయ గర్భగుడిలో నూతన శ్రీరామస్వామి ,సీతమ్మ తల్లి లక్ష్మణ స్వామి, ఆంజనేయస్వామి ,విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ ముందు భాగంలో ముందుగా గణపతి, లక్ష్మీదేవి విగ్రహాలను ప్రతిష్టించారు. మూడు రోజులపాటు ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జీవనోపాదుల రుణ ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం





**బాపట్ల - నవభూమి :** స్వయంసహాయక సంఘాల మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ చేపట్టినది అని ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు గురువారం కర్లపాలెం మండలం స్థానిక మండలసమాఖ్య కార్యాలయం. వి.ఓ.ఎ లకు వార్షిక జీవనోపాదుల రుణ ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ ప్రతి కుటుంభము లో ఒక మహిళా వ్యాపారవేత్త లేదా పారిశ్రామిక వేత్త ను చేయటమే లక్ష్యముగా ప్రభుత్వము పనిచేస్తుందని వివరించారు ప్రభుత్వ మన్ననలు పొందిన మహిళాసంఘాలు పి.4 బంగారు కుటుంభాలను పేదరికమునుండి బయటికి తీసుకురావటం లో తమవంతు సహకారము అందించాలని కోరారు. ఎ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ పేదరిక నిర్మోలనా సంస్థ సూచనలమేరకు కూటమి ప్రబుత్వ కలను నిజముచేయటానికి ప్రత్యేక స్వయంసహాయక బృందాలద్వా వినూత్న పద్దతిలో 13500 కుటుంభాలకు జీవనోపాదుల వార్షిక ప్రణాళిక చేయటము జరిగినది అని ఏ నేలలో ఏ కార్యక్రమానికి ఎంత ఋణము అవసరమవుతుంది ఎలాంటి శిక్షణలు కావాలి వ్యవసాయ ,వ్యవసాయేతర ,వ్యాపార ,పారిశ్రామిక రంగాలలో మక్కువ ఉన్నవారిని గుర్తించటము జరిగినదని వీరికి 12 వతెదీనుండి మండలములో కమ్యునిటీ కో ఆర్డినేటర్ బృందము లు మైక్రోక్రెడిట్ ప్లాన్ చేయటము ద్వారా వారిఅవసరాలుకు తగ్గట్లు అవసరమైనంత మొత్తము పొదుపులు ,స్త్రీనిది ,వున్నతి ,పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ , స్టాండ్ ఆఫ్ ఇండియా ,ఎం.ఎస్.ఎం.ఈ బ్యాంకు అనుసందాన రుణ ప్రణాలిక రూపొందించి జీవనోపాది అవసరాలుకు అవసరమైన మొత్తము అందించి సంఘాలు మైక్రో ఫైనాన్సు బారినపడకుండా చూడటము జరుగుతుందని .అలాగే వారి కి వివిధ శిక్షణలు ఇచ్చి ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక ,వ్యాపార వేత్తగా చేసి తలసరి ఆదాయము పెంచటము ద్వారా ప్రభుత్వ కల నిజము అవుతుందని వివరించారు .ఈ కార్యక్రమం లో మండలసమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి ,అకౌంటేంట్ లక్ష్మి ,వి.ఓ.ఎ లు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల్లో ఆందోళన



**ఇచ్ఛాపురం-నవభూమి:**ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. పేరుకే ఉపాధ్యాయులం కానీ.. సాధారణ ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా ప్రయోజనాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలానికిపైగా ఎదుగుబొదుగూ లేకుండా ఉన్నామని వాపోతున్నారు. కనీసం ఈసారి బదిల్లోనైనా న్యాయం చేయాలని కోరుతున్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే ఉద్దేశంతో 2012-13లో రాష్ట్ర వ్యాప్తంగా 164 ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఇవి పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్నాయి. కానీ ఈ పాఠశాలలతో అనుబంధంగా ఉండే వసతిగృహాలు రాజీవ్ విద్యామిషన్లో ఉన్నాయి. దీంతో ఇక్కడ పనిచేసే పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్స్ (పీటీజీ), ట్రైనింగ్ గ్రాడ్యుడ్ టీచర్స్(టీజీటీ)తో పాటు ఉపాధ్యాయేతర సిబ్బంది ఓ ఏజెన్సీ కింద నిర్వహిస్తున్నారు. దీంతో సాధారణ ప్రభుత్వ ఉపాధ్యాయులకు లభించే చాలా రకాల ప్రయోజనాలు దక్కడం లేదు. చివరకు కోరుకున్న చోటకు బదిలీలు కూడా జరగడం లేదు. దీంతో దశాబ్దాలుగా జిల్లాకు దూరంగా వీరు విధులు నిర్వహిస్తున్నారు.ఆదరణ ఉన్నా.. ప్రయోజనం సున్నా..రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జోన్లుగా విభజించి ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర జోన్-1లో ఉమ్మడి మూడు జిల్లాలు ఉన్నాయి. మొత్తం 35 పాఠశాలలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 14 పాఠశాలలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని పొందూరు, రణస్థలం, కుప్పిలి, లావేరు, జి.సిగడాం, పోలాకి, జలుమూరు, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం, భామిని, పాతపట్నం, కంచిలి, ఓవీ పేట(బూర్జ)లో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 6 నుంచి ఇంటర్ వరకూ తరగతులు ఉంటాయి. 14 పాఠశాలల్లో ఏటా ప్రవేశ పరీక్ష నిర్వహించి.. 1400 సీట్లను ఆరో తరగతిలో భర్తీ చేస్తున్నారు. ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు విపరీతంగా డిమాండ్ ఉంటుంది. కార్పొరేట్ స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో ఇక్కడ బోధన అందిస్తారు. నైతికవిలువలు, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ విషయంలో ప్రత్యేక బోధన ఉంటుంది. అన్ని సదుపాయాలతో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్తోపాటు గ్రంథాలయం ఉంది. అన్నీ బాగున్నా ఇక్కడ ఒకే పాఠశాలలో ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు ఉండిపోవడం మాత్రం అనేక ఇబ్బందులకు కారణమవుతోంది. తొలుత ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో కొంతమందిని మోడల్ స్కూల్స్కు పంపించి బోధన చేయించారు. తరువాత ప్రతి డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ వస్తున్నారు. ప్రతి పాఠశాలలో 16 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అందులో పీటీజీలు 9,10,11 తరగతులకు బోధన సాగిస్తారు. 6,7,8 తరగతులకు టీజీటీలు బోధిస్తారు. జిల్లాలో మొత్తం 200మంది వరకూ ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీరంతా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీరికి ఇతర ఉపాధ్యాయుల మాదిరిగా సర్వీస్ రూల్స్ అమలుకావడం లేదు. ఆర్థిక ప్రయోజనాలు దక్కడం లేదు. కారుణ్య నియామకాలకు అవకాశం లేకుండా పోతోంది. కనీసం పీఎఫ్ సదుపాయం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 62 ఏళ్లు. వీరికి మాత్రం 60ఏళ్లు. ఐదేళ్ల సర్వీస్ ఉంటేనే బదిలీ నిబంధన వీరి పాలిట శాపంగా మారింది. జోనల్ వారీ నియామకాలు కావడంతో విశాఖ జిల్లాకు చెందిన వారు శ్రీకాకుళంలో.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు విశాఖ, విజయనగరం జిల్లాలో పని చేస్తున్నారు. బదిలీలు జరగక అవస్థలు పడుతున్నారు. 2018 డీఎస్సీకి సంబంధించి నియామకాలు 2019లో జరిగాయి. 2022లో వైసీపీ ప్రభుత్వం బదిలీలు చేసింది. కానీ కటాఫ్గా ఒక నెల చాలని కారణంగా వందలాది మంది బదిలీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో చాలామంది దశాబ్ద కాలంగా అదే పాఠశాలల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు పచ్చజెండా ఊపిన నేపథ్యంలో తమను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు. త్వరలో డీఎస్సీ భర్తీలో మోడల్ పాఠశాలల్లో ఖాళీలను చూపించి బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.బదిలీలకు అవకాశం కల్పించాలి విజయనగరం జిల్లా నుంచి వచ్చి శ్రీకాకుళం జిల్లా పురుషోత్తపురం మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా గత నాలుగేళ్లుగా పనిచేస్తున్నాను. బదిలీలు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నాం. బదిలీలకు అవకాశం కల్పించాలి..సమస్యలు పరిష్కరించాలి సాధారణ ఉపాధ్యాయుల మాదిరిగానే.. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులను పరిగణించాలి. ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి. ముఖ్యంగా బదిలీల్లో పారదర్శకత పాటించాలి. నిబంధనలు సడలించి అందరికీ అవకాశం ఇవ్వాలి. పీఎఫ్తో పాటు కారుణ్య నియమకాలకు అనుమతులివ్వాలి. డీఎస్సీ-2025లో ఖాళీలను చూపించి బదిలీలకు అవకాశం కల్పించాలి.

# దర్శి ప్రాంతంలో కల్తీపాల తయారీ

**దర్శి-నవభూమి :**దర్శి ప్రాంతంలో కల్తీపాల తయారీ కుటీర పరిశ్రమగా మారింది. తక్కువ పెట్టుబడితో అనతికాలంలోనే కోటీశ్వరులు కావాలన్న ఉద్దేశంతో కొంతమంది ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నారు. వీటిని కొందరు ప్రైవేటు డెయిరీలకు పోస్తుండగా, మరికొందరు నేరుగా ప్రజలకు విక్రయిస్తున్నారు. విషయం తెలియని ప్రజలు ఆ పాలను తాగి రోగాలను కొనితెచ్చుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన ఆహార భద్రతాశాఖ అధికారులు ఆవైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల్లాలోని పలు గ్రామాల్లో కల్తీపాల తయారీ జోరుగా జరుగుతోంది. తాళ్లూరు మండలంలో గతంలో ఒక వ్యక్తి రెండు గేదెలు మాత్రమే పెట్టుకొని రోజుకు 200 లీటర్ల పాలు శీతల కేంద్రానికి పంపేవారు. దర్శిలో మరో వ్యక్తి ఇంటిలోనే కల్తీపాలు తయారుచేసి పాలశీతల కేంద్రా నికి సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. కల్తీపాల తయారీ కోసం నెలకు 30 టన్నుల పాలపొడి హైదరాబాద్ నుంచి ఇక్కడికి వస్తున్నట్లు సమాచారం. అక్రమా ర్కులు తయారుచేసిన కల్తీపాలను దర్శి పట్టణంలోని ఒక పాలశీతల కేంద్రం ముమ్మరంగా కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ల్యాక్టోమీటర్ వినియోగించి పాలను తనిఖీ చేసి స్వచ్ఛమైనవని నిర్ధారించి కొనుగోలు చేయాలి. అలాచేస్తే పెద్దగా లాభాలు రావు. కల్తీపాలు తక్కువ ధరకు కొనుగోలు చేసినందున కంపెనీకి ముమ్మరంగా లాభాలు వస్తున్నాయి. దీంతో ఓ పాల శీతల కేంద్రం నిర్వాహకులు అక్రమార్కులకు అడ్వాన్సులు ఇచ్చి కల్తీపాల తయారీని ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.కల్తీపాల తయారీదారులపై చర్యలు తీసుకోవా ల్సిన ఆహార భద్రత శాఖ అధికారులు ఆరునెలలకు ఒకసారి అరకొర తనిఖీలకు పరిమితమవుతున్నారు. కల్తీపాలు తయారుచేస్తున్న వ్యక్తులు, వాటిని సేకరి స్తున్న పాల శీతల కేంద్రాల నిర్వాహకులు ఆహార భద్ర తశాఖ అధికారులకు ముడుపులు చెల్లిస్తూ అక్రమ వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అధికారులు తనిఖీ చేసిన ప్రతిసారీ వందల లీటర్ల కల్తీపాలు పట్టుబడ్డాయి. ఆ పాలు తయారుచేస్తున్న అక్రమార్కులపై పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొంతమందికి నామమాత్రపు జరిమానాలు విధించి మిన్నకుండిపోతున్నారు. దీంతో కొంతకాలం మౌనంగా ఉంటున్న అక్రమార్కులు ఆతర్వాత య?థాతథంగా కల్తీపాలను తయారు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు స్వచ్ఛమైన పాలు ఎక్కడ దొరుకుతాయో అర్థంకాక సతమతమవుతున్నారు. అక్రమార్కులతో వాస్తవంగా గేదెలు పెంచుకొని స్వచ్ఛమైన పాలు విక్రయించే వ్యాపారులకు కూడా మచ్చ పడుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ వ్యాపారం గురించి పట్టించుకున్న నాథుడు లేడు. ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు ప్రజల సొమ్మును దోచుకోవడంతోపాటు, వారి ఆరోగ్యంతో కూడా చెలగాటం



ఆడారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమాలకు అడ్డుపడుతుందని ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారు.కల్తీపాల తయారీ ఇలా..గతంలో పాలలో నీళ్లు కలిపి కల్తీ చేసేవారు. ఆతర్వాత అధికపాల ఉత్పత్తి కోసం పశువులకు ఇంజక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు. ఇప్పుడు ఏకంగా ప్రాణాలను హరించే పదార్థాలతో కల్తీ చేస్తున్నారు. కల్తీ పాలు తెల్లగా ఉండేందుకు పాలపొడిని ఉపయోగిస్తున్నారు. జిగురు వచ్చేందుకు పామాయిల్ను మిక్స్ చేస్తున్నారు. నురుగు కోసం యూరియా, సల్ఫర్ను కలుపుతున్నారు. ఇలా రూ.100 ఖర్చుతో 10 లీటర్ల కల్తీపాలు తయారు చేస్తున్నారు. దాన్ని లీటర్ రూ.70కు ప్రజలకు అమ్ముతున్నారు.పోలీసుల ముమ్మర తనిఖీలు కల్తీపాల తయారీ నియంత్రణ గురించి ఆహార భద్రతశాఖ అధికారులు పట్టించుకోక పోయినప్పటికీ దర్శి పోలీసులు కొద్దిరోజులుగా ముమ్మర తనిఖీలు చేసి అక్రమ వ్యాపారాన్ని నియంత్రించేందుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల దర్శి సీఐ వై.రామారావు మారువేషంలో అనేక గ్రామాల్లో తిరిగారు. దర్శి ఎస్ఐ ఎం.మురళి, తాళ్లూరు, ముండ్లమూరు ఎస్ఐలు కూడా సిబ్బందితో కలిసి డెయిరీ ఫాంలను తనిఖీ చేశారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న పాలను తనిఖీ చేశారు. దీంతో అక్రమార్కుల వెన్నులో వణుకు మొదలైంది. కొద్దిరోజుల క్రితం కల్తీపాలు తయారు చేస్తున్న అక్రమార్కులు ఒకచోట సమావేశమై ఈవిషయంపై ఏం చేయాలని చర్చించుకున్నట్లు తెలిసింది. వీరికి పెద్దన్నగా వ్యవహరిస్తున్న పాలశీతల కేంద్రం నిర్వాహకుడి సలహాను కూడా తీసుకున్నట్లు తెలిసింది. పోలీసు దూకుడు తగ్గేవరకు కొద్దిరోజులు మౌనంగా ఉంటే అంతా సర్దుకుంటుందని వారు భావించినట్లు సమాచారం. అయితే, తనిఖీలు నిర్వహించిన పోలీసు అధికారులు కల్తీపాలు ఎవరెవరు తయారుచేస్తున్నారనే సమాచారాన్ని పూర్తిగా తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఆహార భద్రత అధికారులతో చర్చించి అక్రమార్కులపై త్వరలో చర్యలకు శ్రీకారం చుట్టనున్నట్టు సమాచారం.

## వ్యాపారులకు సంవత్సరిక లైసెన్సులు అవగాహన సదస్సు



**బాపట్ల-నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయములో మున్సిపల్ కమీషనర్ గురువారం ఉదయం పట్టణంలో ఉన్న వివిధ వ్యాపార రంగాల అసోసియేషన్స్ ప్రతినిధులతో సంవత్సరిక వ్యాపార లైసెన్సులపై మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో పట్టణంలోని వ్యాపార అసోసియేషన్ ప్రతినిధులు, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కలెక్టర్ను ప్రశంసించిన గవర్నర్



**బాపట్ల - నవభూమి :** రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్లో ఇద్దరు మహిళలను కాపాడిన మెరైన్ పోలీసులు



**బాపట్ల-నవభూమి :** బాపట్ల సూర్యలంక బీచ్లో, ఇద్దరు వ్యక్తులు సముద్రంలో స్నానం చేస్తుండగా ఒకసారిగా పెనుతరంగాల వల్ల లోతైన నీటిలోకి కొట్టుకుపోతున్న దుర్గేశ్ దేవి, ఉత్తరప్రదేశ్ కు చెందిన నీషా, వారిని గమనించిన సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, ఆదేశాలతో ఎస్సై నాగ శివారెడ్డి, ఏఎస్ఐ అమరేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ రావు, హెూంగార్డ్ నారాయణ, బాపట్ల రూరల్ పోలీస్ వారు, ఈతగాళ్లు వెంటనే స్పందించి వారిని రక్షించి, సముద్ర తీరం ఒడ్డుకు తీసుకువచ్చారు. ప్రాథమిక చికిత్స అందించిన తరువాత వారు సురక్షితంగా ఉన్నారని గుర్తించారు.

## ప్రజలకు ఆపదలో అండగా జనసేన పార్టీ. రాయపురెడ్డి కృష్ణ

**మాడుగుల మే 8 నవభూమి :**మాడుగుల : ప్రజలకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపురెడ్డి కృష్ణ అన్నారు.మండలంలోని ఘాట్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం క్రియాశీల సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 5200 క్రియాశీల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఒక్క మాడుగుల మండలంలోని 3000 పైగా సభ్యత్వ లు చేయడం జరిగిందన్నారు.ఇంకా మరిన్ని సభ్యత్వాలు నమోదుకు కృషి చేయాలని కోరారు.ఈ సభ్యత్వ నమోదు వల్ల సభ్యులకు పార్టీ అనేక విధాలుగా సేవలు అందజేయనుందని తెలిపారు. అంతేకాకుండా ప్రమాద బీమా కూడా వర్తిస్తుందన్నారు. పెండింగ్ లో భీమాల నగదు ఆరు నెలల్లో అకౌంట్లోకి జమ అవుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందని , పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎటువంటి సమస్యలున్న తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గ్రెడ్డి శివాజీ , ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు , అశోక్ కుమార్, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శుక్రవారం
09,మే,2025

# పట్టణాభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే శిరీష



**పలాస-నవభూమి :**పట్టణ అభివృద్ధే ధ్యేయమని, అన్ని వార్డుల్లో పనులు చేపడతామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. 18వ వార్డు ఐటీఐ మార్గంలో రూ.7.30 లక్షల తో సీసీ రోడ్డు, 4వ వార్డు మీలగారంపాడులో రూ.5 లక్షలతో కంకర రోడ్డు పనులకు బుధ వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీడీపీ హయాంలోనే మునిసిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. అన్ని వార్డుల్లో రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్ సౌక ర్యం కల్పిం చడం జరిగిందన్నారు. శివారు ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్య క్రమంలో మునిసిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ ఎన్.రామారావు, టీడీపీ నాయ కులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురి టి సూర్యనారాయణ, ఎం.నరేంద్ర, మల్లా శ్రీనివాస్, ఎ.రామకృష్ణ, సత్యం, దడియాల నర్సింహులు పాల్గొన్నారు.మా గ్రామాన్ని వజ్రపుకొత్తూరులో విలీనం చేయండి. సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా గ్రామాన్ని జనాభా చాలలేదని పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో కలిపా రని, కనీస సదుపాయాలు లేకపోవడంతో ఇ బ్బందులు పడుతున్నామని, మా గ్రామాన్ని వజ్రపుకొత్తూరు మండలంలో విలీనం చేయా లని మీలగారంపాడు గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శిరీషను కలిసి తమ గోడును వెలిబుచ్చారు. పల్లిసారధి, రాజాం పంచాయతీలకు సమీపంలో మా గ్రామం ఉందని, మునిసిపాలిటీకి సంబంధం లేకున్నా కేవలం జనాభా కోసం పట్టణంలో విలీనం చేశారని, న్యాయం చేయాలని కోరారు.

## గున్నేపల్లిలో ఎంపి గంటి హరీష్ పర్యటన



**అమలాపురం . మే8.( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం సభ్యుడు గంటి హరీష్ మాధురి గున్నేపల్లి అగ్రహారం గ్రామం లో గురువారం పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గంటి హరీష్ మాధుర్ కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామ చంద్రరావు (రాము ) మరియు గ్రామ ప్రజలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. సదరు కార్యక్రమం లొ భాగంగా లోక్ సభ మాజీ స్పీకర్ స్వర్గీయ జి యం సి బాలయోగి హయాంలో ఆయన చేపట్టిన పనులను గున్నేపల్లి అగ్రహారం గ్రామంనకు వాటర్ ట్యాంక్, పంచాయతీ కార్యాలయం మరియు స్కూల్ బిల్డింగ్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను తనయునికి వివరించారు. వెంటనే స్పందించి న హరీష్ మాధురి తన తండ్రి స్వర్గీయ బాలయోగి వలే తాను గ్రామ అభివృద్ధి కి పూర్తిగా సహకారిస్తాన ని తన తండ్రి బాటలోనే తాను పూర్తిగా సహకరిస్తానని గ్రామ ప్రజలుకు, మరియు కార్యకర్తలు కు హామీ ఇచ్చారు.

## యర్రంశెట్టి వెంకటసుబ్బారావు ప్రధమ వర్ధంతి

### కార్యక్రమంలో గాదె వెంకటేశ్వరరావు



**బాపట్ల-నవభూమి :**యర్రంశెట్టి విశ్వనాథ్ యర్రంశెట్టి నారాయణ తండ్రి యర్రంశెట్టి వెంకటసుబ్బారావు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ , ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, జనసైనికులు కారుమూరి అంజినేష్ ,పసుపులేటి మహేష్,కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, విష్ణుమొలకల చంద్రమోహన్,అంకిరెడ్డి అనూష్,కామిశెట్టి సాయిబాబు,సూరినేని రాజేష్,సాయిన రాంబాబు,దండుప్రోలు కిషోర్,రాజేంద్ర, నాని,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యశాలలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు సమ్మెను పట్టించుకోని అధికార యంత్రాంగం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని జిల్లా వైద్యశాల ఆవరణలో గత పది రోజులు నుండి కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఓ)లు ప్లే కార్డ్స్ పట్టుకుని సమ్మె చేస్తున్న కనీస ఏఒక్క అధికారి కానీ ఏఒక్క నాయకుడు గాని వారిని పలకరించిన పాపనపోలేదు వారు ఏమి కొంతెమ్మకోర్కెలు కోరలేదు వారు వారికి రావలసిన న్యాయమైన కోర్కెలు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్న మా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పక్కన పడేసిందని, జిల్లా లో పనిచేస్తున్న మమ్మల్ని గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్న గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాలు విషయంలో తీవ్ర నిరాశను ఎదుర్కొంటున్నామని,2023 ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ ఉద్యోగులందరికీ 23% వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలు క్రమాబాధికరించాలని,ఈ పి ఎఫ్ ఓ పురుధించాలని, క్లినిక్ అద్దె బకాయిలు వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని,నిర్దిష్టమైన జాబ్ చాటర్ అందించాలని,ఎఫ్ ఆర్ ఎస్ నుండి సిహెచ్ఓ లను మినహాయింపు నివ్వాలని హెచ్ ఆర్ పాలసీ-ఇంక్రిమెంట్,ట్రాన్సర్ పితృత్వ సెలవులు మొదలగునవి అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న (10000) పది వేలమంది రోడ్డున పడ్డామని గత ప్రభుత్వం ల కాకుండా కూటమి ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుంది అనుకుంటే ఉన్నతాధికారులే కాదు కూటమి ప్రభుత్వ పెద్దలు నాయకులు కూడా మమ్మల్ని పలకరించిన పాపాన పోవడం చాలా బాధకరంగా ఉందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు విచారణ చెందుతున్నారు. గత సంవత్సర కాలంగా పి ఎఫ్ కి కూడా గతి లేకుండా పోయింది మా పరిస్థితి,గ్రాడ్యుయేషన్ చేసిన మాకు భిక్షాటన చేసుకునే పరిస్థితిని తేవద్దు అని కూటమి పెద్దలు ఇకనైనా మా సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వేడుకుంటున్నారు.

## విద్యుత్ శాఖపై జగన్ తప్పుడు ఆరోపణలు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర ఆగ్రహం



**తాడేపల్లి, మే 9 (నవభూమి)** విద్యుత్ శాఖపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. యాక్సిస్, బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందాలపై జగన్ చేస్తున్న విమర్శలు అవాస్తవమని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ ఒప్పందాలు చేసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెరిగాయని, రూ.1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి ఆరోపించారు. పీక్ అవర్స్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ.9.30కి కొనుగోలు చేసిన వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ.4.60కే కొనుగోలు చేస్తోందని ఆయన వివరించారు. అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ సాక్షి మీడియా ద్వారా జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి రవికుమార్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, తగ్గించేందుకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# జిల్లా నుంచి తరలిపోతున్న పశువులు



**విజయనగరం-నవభూమి:**దత్తిరాజేరు మండలం పెద్దమానాపురం సంత ఉత్తరాంధ్రలోనే అతి పెద్దది. ఇక్కడకు ఒడిశాతో పాటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి సైతం పశు వులను తెచ్చి విక్రయిస్తుంటారు. ప్రతి శనివారం జరిగే ఈ సంతలో సగటున కోటి రూపాయలకుపైగా క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. దళారులు కీలక ప్రాత పోసిస్తూ పెద్ద ఎత్తున పశువులను కబేళాలకు తరలిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.జామి మండలం అలమండలో వారపుసంత కూడా చాలా పెద్దది. సమీప మండలాల నుంచి రైతులు పశు వులను ఇక్కడికి తెచ్చి విక్రయిస్తుంటారు. వ్యవసాయ సీజన్ ముగిశాక పశువుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ఇలా కొనుగోలు చేసిన పశువులు నేరుగా కబేళాలకు తరలుతుంటాయి.జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పశువులు అక్రమంగా తరలుతున్నాయి. కొన్ని జీవాలుగా.. ఇంకొన్ని మాంసం రూపంలో రవాణా అవుతున్నాయి. ఇతర రాష్ట్రాలు, దేశాలు దాటుతున్నాయి. ఈ తంతు ఓ పెద్ద మాఫియాలా మారింది. అందుకే సంవత్సరాలుగా సాగుతున్నా కట్టడి కావడం లేదు. మూగ జీవాలతో కొందరు అక్రమ వ్యాపారం చేస్తున్నారు. సంతల వద్ద కొనుగోలు చేసిన దగ్గర నుంచి విదేశాలకు తరలించే దాకా వివిధ చోట్ల ఆయా వ్యక్తుల ద్వారా ఈ దందా సాగుతోంది. విజయనగరంలో ఓ పెద్ద కబేళా నడుస్తోంది. ఇది కాకుండా విశాఖ, సామర్లకోట నుంచి కూడా పశుమాంసం అరబ్ దేశాలకు ఎగుమతి అవుతోంది.జిల్లాలో పశువుల రవాణా అక్రమ వ్యాపారానికి గ్రామీణ సంతలు అడ్డాగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో చాలాచోట్ల సంతలున్నాయి. పూసపాటిరేగ మండలంలో కందివలస గెడ్డ వద్దసంత జరుగుతోంది. దత్తిరాజేరు మండలంలోని పెద్దమానాపురంతో పాటు రాజాం, చీపురుపల్లి, అచ్యుతాపురం వంటి చోట్ల సంతలు నడుస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి సంతలకు వస్తున్న వారు దళారులను ఏర్పాటుచేసుకుంటున్నారు. సంతలను తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటున్నారు. ప్రతి శనివారం పెద్దమానాపురంలో భారీగా పశువుల వ్యాపారం జరుగుతోంది. ఒడిశాలోని అప్పుర, కోరాపుట్ తదితర సంతల నుంచి దళారులు వచ్చి పశువులను కొనుగోలు చేస్తారు. పార్వతీపురం, అలమండ, అచ్యుతాపురం సంతల్లో కొనుగోలు చేసిన పశువులను సైతం ఇక్కడికే తెస్తారు. ఒక్కో పశువును రూ.10 వేల నుంచి రూ.70 వేల వరకూ విక్రయిస్తారు. ఆరోగ్యంగా ఉన్న పశువులు భారీ ధరకు అమ్ముడవుతాయి. ప్రతివారం జిల్లా నుంచి 8 వేల గోవులు తరలిపోతున్నాయి. పెద్దమానాపురంలో శనివారం ఉదయం కొనుగోలుచేసిన తరువాత రాత్రి వేళల్లో వాహనాల్లోకి ఎక్కించి రవాణా చేస్తున్నారు. విశాఖ, కాకినాడ, గొల్లప్రోలు, కత్తిపూడి, రాజమండ్రి, నూజివీడు ప్రాంతాలకు బలహీనంగా ఉన్న పశువులను తరలిస్తారు. ఆరోగ్యంగా ఉన్న వాటిని చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాలకు తరలిస్తారు.రవాణాలో మాయలురాజమండ్రి, జామి ప్రాంతాలకు చెందిన వారు పశువుల రవాణాలో ఆరితేరిపోయారు. రెండు అంతస్తుల్లో ఉన్న వాహనాలను కూడా పశువుల తరలింపునకు వినియోగిస్తున్నారు. సాధారణంగా 15-20 పట్టే వాహనాల్లో 60 నుంచి 70 పశువులను ఎక్కిస్తున్నారు. కేరళ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లిన తరువాత అవి గమ్యానికి చేరినట్టే. అక్కడ పశువుల రవాణాపై ఎటువంటి ఆంక్షలు లేవు. ఇక్కడి పశు మాంసానికి అరబ్ దేశాల్లో విపరీతమైన గిరాకీ ఉంది. దేశీయంగా కిలో పశుమాంసం రూ.250 నుంచి రూ.450 పలుకుతోంది. కానీ అరబ్ దేశాల్లో రూ.6 వేలకు విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశాకు చెందిన పశువులను వధించి పోర్టులు, ఇతరత్రా అక్రమ మార్గాల్లో అరబ్ దేశాలకు చేరుతున్నట్టు తెలుస్తోంది.ఎక్కడికక్కడే దళారులు..జిల్లాలో పశువుల కొనుగోలు తంతులో దళారులే అంతా. కొనుగోలుదారుల విషయం బయటకు తెలియదు. రైతుల రూపంలో గ్రామాల్లోకి వస్తారు. పశువులను కొనుగోలు చేస్తారు. వాటిని రహస్య ప్రాంతాలకు తరలిస్తారు. రాత్రిపూట లారీలు, ఇతర వాహనాల్లో కుక్కి తరలిస్తుంటారు. మరికొందరైతే కంటైనర్లతో రహస్యంగా తరలించుకుపోతున్నారు.దయనీయ స్థితిలో..పశువుల తరలింపు, రవాణాకు అనుమతిపత్రాలు తప్పనిసరి. సుదూర ప్రాంతాలకు వ్యవసాయ పనుల నిమిత్తం, పాడి అవసరాలకు తరలిస్తున్నామని ధ్రువీకరిస్తూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నుంచి అనుమతి తీసుకోవాలి. వాహనాల విషయంలో సైతం నిబంధనలు పాటించాలి. పశువులు ఎక్కడానికి, దిగడానికి వాహనాలు అనువుగా ఉండాలి. గాలి, వెలుతురు ఉండేలా చూడాలి. వైద్య కిట్లు వాహనంలో అందుబాటులో ఉండాలి. సుదూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నట్టు అయితే పశుగ్రాసం ఉంచాలి. అవి నిల్చునే వెసులబాటు ఉండాలి. ఇవేవీ పాటించిన దాఖలాలు లేవు. ఒకే వాహనంలో 40 నుంచి 50 పశువులను కుక్కి తరలిస్తున్నారు. దారిపొడవునా కనీసం వాటికి ఆహారం వేయడం లేదు. దీంతో ఆకలికి, దప్పికతో అలమటించే పశువులు మార్గమధ్యలో మృత్యువాతపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా యంత్రాంగం నిద్రపోతోంది.ప్రత్యేక దృష్టి జిల్లాలో పశువుల అక్రమ రవాణాపై దృష్టిపెట్టాం. అంతర్ రాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ రోడ్లలో సైతం తనిఖీలు ముమ్మరం చేశాం. అన్నిరకాల అనుమతులు, వ్యవసాయ పనుల నిమిత్తం తరలిస్తున్నారని తేలాకే విడిచిపెడుతున్నాం. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను నిలిపివేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలపై సైతం దృష్టిపెట్టాం. జిల్లా నుంచి పశు అక్రమ రవాణా జరుగకుండా అడుగడుగునా అడ్డుకుంటాం.

# అంతటా యుద్ధ ఆసక్తి, ఉత్కంఠ



**ఏలూరు-నవభూమి :**సిందూర్ ఈ పదమే అనేక మందిలో రక్తం ఉప్పొంగేలా చేస్తోంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెళ్లగించాలని ఈ దిశగా సమరనాదానికి దిగితే తాము కూడా సైఅంటూ నినాదాలు చేస్తున్నారు. ఇప్పుడు అంతటా యుద్ధసన్నద్ధమే. నిన్న, మొన్నటి వరకు పాకిస్థాన్‌పై భారత్ బెదిరింపులతో సరిపెడుతుందని అందరూ భావిం చారు. కానీ ఇంకోవైపు ఉగ్రవాదాన్ని తుదిముట్టించేందుకు సిందూర్ పేరిట సింహనాదం చేశారు. ఇంకేముంది ఊరూ, వాడా ఇదే నినాదం. పోలీస్ బలగాలు యుద్ధసన్నద్ధతపై జిల్లాలో పలుచోట్ల మాక్‌డ్రిల్ చేశారు. ఉమ్మడి పశ్చిమలో అన్నిచోట్ల యుద్ధకథనాలు, సమాచారంపై ప్రజలు ఆసక్తి కనబరిచారు. ఇప్పటికే భారత్ ఆర్మీలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సైనికులైతే తాము కూడా యుద్ధభూమి లో పోరాడేందుకు సిద్ధమేనన్నట్లు సంకేతాలిస్తున్నారు. దీని కితోడు యుద్ధానికి సంబంధించి అన్ని వర్గాల్లోనూ ఆసక్తి, ఉత్కంఠ మరింత పెరిగింది. కేంద్రం ఈ విషయంలో ఎలాంటి చర్యలకు దిగినా తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు యూట్యూబుల్లో సరదా రీల్స్‌లో సరిపెట్టుకున్న వారంతా ఇప్పుడు యుద్ధంపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. నెట్‌లో వస్తున్న అప్‌డేట్‌ల కోసం అన్వేషణ భారీగా పెరిగింది. యుద్ధం లాభ, నష్టాలు, పాకిస్థాన్‌పై యుద్ధం సబబేనా లేదా కాదా అనే అంశాలు చర్చకు వచ్చినప్పుడు యుద్ధ సన్నాహాలకు అనుగుణంగానే స్పందిస్తున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ తీరుతెన్నులు భవిష్యత్‌లో ఎలా ఉండబోతున్నాయో వ్యాపార వర్గాలన్నీ ఇప్పటికే మునిగితేలాయి. నిత్యావసరాల ధరలు ప్రత్యేకించి చమురు ధరలతోపాటు మరికొన్ని నిత్యవసరాలు చుక్కల నంటే అవకాశం ఉందనే భావన మరింత పుంజుకుంది.అందరిదీ.. ఆ వైపు చూపే..బీజేపీతోపాటు మిగతా పార్టీల క్యాడర్ యుద్ధ కార్యక్ర మాలపై ఉత్కంఠకు గురవుతున్నాయి. బీజేపీ యుద్ధానికి అనుకూలంగా పిడికిలి బిగిస్తోంది. సోషల్ మీడియాలో సాధ్యమైనన్ని పోస్టులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలు యుద్ధసన్నద్ధతను ఆమోదించడం లేదు. అంతర్జాతీయంగా ఇప్పటికే ఒడిదుడుకులు ఎదుర్కొం టున్న తరుణంలో యుద్ధం సబబు కాదనే అభిప్రాయం ఆ పార్టీల్లో వినిపిస్తోంది. సీపీఐ అగ్రనాయకత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఈ ప్రభావం స్థానిక నేతలపై పడింది. టీడీపీ, వైసీపీ ఈ దిశగా ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. పట్టణాల్లోనే కాకుండా పల్లెల్లోను ఈ తరహా పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఒకరిద్దరు గుమిగూడితే చాలు పాకిస్థాన్ పని అయిపోయినట్లుగానే చర్చకు దిగుతున్నారు. కేంద్రంలో బీజేపీ దూకుడుపై కొందరు ఆమోదం ప్రదర్శిస్తుండగా, ఇంకొందరు వ్యతిరేకిస్తున్నారు.మాక్‌డ్రిల్‌పై కలెక్టర్ సమీక్షమాక్‌డ్రిల్‌పై కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేకంగా సమీక్షిం చారు. గౌతమీ సమావేశం హాల్లో వివిధ శాఖల అధికారుల తో సమీక్షించారు. యుద్ధ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా ప్రాణరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై విపత్తు నివారణ శాఖ, పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. గ్రామ, పట్టణ ప్రాంతాల్లో సైరన్‌తో ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆ సమయంలో పౌరులందరూ సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలన్నారు. సమావేశంలో జేసీ ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.యుద్ధసన్నద్ధత.. అప్రమత్తంయుద్ధసన్నద్ధత దిశగా స్థానికుల్ని అప్రమత్తం చేసే పని ఆరంభమైంది. బుధవారం ఏలూరు జిల్లా కేంద్రం తోపాటు పలు మండలాల్లోను మాక్‌డ్రిల్ నిర్వహించా రు. హఠాత్తుగా ఎలా తమను తాము కాపాడుకో వాలో ప్రజల్లో చైతన్యం తెచ్చేలా స్థానికులను పోలీసు బల గాలు మరింత అప్రమత్తం చేశాయి. కేంద్రం ప్రక టిం చిన 244 జిల్లాలే కాకుండా ఏలూరు వంటి జిల్లాల్లోను మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలను అప్ర మత్తం చేయ దానికే మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్టు ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంట ర్‌లో జరిగిన మాక్‌డ్రిల్‌ను పెద్దఎత్తున ప్రజలు తిల కించారు.సిందూర్‌తో ఉగ్రవాదం అంతం మంత్రి కొలుసు పార్థసారథి భారతదేశంతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఇప్పటికీ పాకిస్థాన్‌కు అర్థ మయ్యి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ తగిన బుద్ధి చెబుతుంది. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదం అంతానికి శాశ్వత పరిష్కారం అడుగులు పడుతు న్నాయి. భారత్ సైన్యానికి నా అభినందనలు.

# దేవాలయాల ట్రస్టు బోర్డుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



**భీమవరం-నవభూమి :**జిల్లాలోని నామినేటెడ్ పోస్టుల భర్తీ జాతర ప్రారంభమైంది. పదవుల కోసం ఎదురుచూస్తున్న కూటమి పార్టీల క్యాడర్‌కు ఉత్సాహాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి 11 నెలలు కావస్తున్నా ఇంత వరకు నామినేటెడ్ పోస్టులు భర్తీ కాకపోవడంతో క్యాడర్‌లో అసంతృప్తి నెలకొంది. ఈ తరుణంలో దేవదాయ, ధర్మదాయ శాఖకు సంబంధించిన ఆలయాలకు ట్రస్టు బోర్డులను నియమించేందుకు ఆ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీచేశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి 129 దేవాలయాలకు ధర్మకర్తలమండలిని నియమించడానికి ఆదేశాలు జారీ అయ్యాయి. సంబంధిత దేవాలయాలకు అర్హులైన వారు నోటిఫికేషన్ జారీచేసిన 20 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలి. అనంతరం ఈ దరఖాస్తులను పరిశీలించి నియమిస్తూ ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఐదు లక్షల ఆదాయం కలిగిన దేవాలయాలకు మాత్రమే ప్రస్తుతం ఉత్తర్వులు ఇచ్చారు.నియమ నిబంధనలువార్షికాదాయం రూ.ఐదు నుంచి రూ.25 లక్షలు వచ్చే దేవాలయాలు, సత్రాలకు తొమ్మిది మంది సభ్యులు, రూ.25 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉండే దేవాలయాలు, సత్రాలకు 11 మంది, రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు వచ్చే వాటిల్లో 11 మంది, రూ.5 కోట్ల నుంచి రూ.20 కోట్లలోపు 13 మంది సభ్యులు, రూ.20 కోట్లపైగా ఆదాయం ఉండే దేవాలయాలు, సత్రాలకు 17 మంది ట్రస్ట్ సభ్యులుంటారు. ఆయా సభ్యుల్లో ఒక బ్రాహ్మణ, ఒక నాయీ బ్రాహ్మణ, 50 శాతం మహిళలు ఉండాలి. వీరిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సభ్యులకు అవకాశం కల్పించాలి. సభ్యులంతా హిందువులై ఉండి, 30 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.ప్రముఖ ఆలయాలు జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన భీమవరం మావుళ్ళమ్మ, పంచారామక్షేత్రమైన గునుపూడి సోమేశ్వర, జనార్ధన స్వామి, పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి, నత్తా రామేశ్వరం, జుత్తిగ సోమేశ్వరస్వామి, ఆచంట రామలింగేశ్వరస్వామి తదితర ఆలయాలు ఉన్నాయి.

## ఇచ్చిన కొలతల ప్రకారం పని చేయాలి

### దినసరి కూలి 307 రూపాయలు ఇస్తాం

### ఏపీవో వెంకటనారాయణ



**మద్రిపాడు(నవభూమి ):**ఖాదర్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో వెంకటనారాయణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు కొలతలు ప్రకారమే పనిచేస్తే రోజుకి 307 రూపాయలు దినసరి కూలి వస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా మెట్ట ప్రాంతమైన గ్రామాలు కనుక ఎండలు అధికంగా ఉండటం గమనించి ఉదయాన్నే 6 నుంచి 10 గంటల వరకు అంటే రోజుకి నాలుగు గంటలు కనీసం పని చేయాలని ఆయన కూలీలకు వివరించారు అలాగే ప్రమాద బీమా 18 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు లోపు ఒక్క ఏడాదికి 20 రూపాయలు తెలిస్తే ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఎడల కుటుంబానికి రెండు లక్షల రూపాయలు వస్తాయని ఈ అవకాశాన్ని ప్రతి ఉపాధి కూలీలు వినియోగించుకోవాలని ఆయన కోరారు కూలీలు సమ్మర్ అలవెన్స్, గడ్డపారులకు, నీళ్లు కలిపి డబ్బులు వస్తున్నాయి కానీ ఆ డబ్బులు మాకు ఇప్పుడు రావట్లేదని ఏపీవో దృష్టికి తీసుకెళ్ళగా ఆయన మా చేతుల్లో ఏమీ లేదమ్మా 2020 ఎన్ఐసి అయిన తర్వాత పథకాలన్నీ తీసేసారు మీ కష్టాన్ని మేము అర్థం చేసుకొని పై స్థాయి అధికారులకు చేరవేస్తామని ఆయన అన్నారు ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ వీరంరెడ్డి గంగిరెడ్డి పాల్గొన్నారు.

## పోతునూరు గ్రంథాలయంలో వేసవి వినోదం ...విజ్ఞానం





**దెందులూరు, మే 8 నవభూమి :**వినోదం విజ్ఞానాన్ని పెంపొందించేలా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని పోతునూరు గ్రంథ పాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. పోతునూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము 10వ రోజు వివిధ స్కూల్ నుంచి 15 మంది విద్యార్థిని ,విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చారు. వారికి మొదటిగా నీతి కథలు చెప్పించారు. తదుపరి చదరంగం , క్యారం బోర్డ్స్, కోకో ఆటలు గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు నేర్పించారు. అనంతరం వారికి స్నాక్స్ పంచిపెట్టారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథ పాలకుడు రాంబాబు కోరారు.

## ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్



**అనంతపురం, మే 08 నవభూమి :**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక %ం% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పరిశీలించారు. ఏర్పాట్లు ఎంతవరకు పూర్తయ్యాయి, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అధికారులతో మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులన్నింటిని పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, ప్రజావేదిక సభకు సంబంధించి ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినందుకు అన్ని రకాల ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కార్యాలయం అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

